# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 48 | ఆదివారం 19, అక్టోబర్ 2025 | పేజీలు: 08 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com




## సంక్షోభం సృష్టిస్తేనే.. బీసీ రిజర్వేషన్ల పెంపు

ఎంపీలు రాజీనామా చేయాలి
అప్పుడే బీసీ బిల్లు
నడుచుకుంటూ వస్తది
తెలంగాణ జాగృతి
అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
బీజేపీ ఎంపీల ఇండ్లు ముట్టడి



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**
"దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ పార్టీలు ఈ బంద్‌కు మద్దతు తెలపడం అంటే హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్టు. తెలంగాణ బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తది. రాజకీయ సంక్షోభం సృష్టిస్తేనే బీసీల రిజర్వేషన్ల పెంపు సాధ్యమవుతుంది" అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్ కు కవిత మద్దతు ప్రకటించారు. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ నాయకులతో కలిసి శనివారం (అక్టోబర్ 18న) ఉదయం ఖైరతాబాద్ చౌరస్తాలో భారీ మానవహారం నిర్మించారు. గంటపాటు ఆందోళన చేసి బీసీలకు మద్దతు తెలిపారు.

**బీసీలను కాంగ్రెస్, బీజేపీ మోసం చేస్తున్నాయి..**
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీ లు పదే పదే మోసానికి ..మిగతా 2లో





# స్తంభించిన తెలంగాణ

## బీసీ జేఏసీ బంద్ సక్సెస్

ట్యాంక్ బండ్ పై బైఠాయించిన మంత్రులు
బైక్ ర్యాలీలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
సత్తుపల్లిలో మంత్రి తుమ్మల,
సికింద్రాబాద్‌లో కొండా సురేఖ నిరసన
ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో ఖైరతాబాద్‌లో ఆటో ర్యాలీ
బర్కత్ పురాలో ఆర్ కృష్ణయ్య, పాయల్ శంకర్ నిరసన
ఆర్టీసీ క్రాస్ రోడ్డులో బీఆర్ఎస్ మాజీ మంత్రుల ఆందోళన

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**
బీసీ రిజర్వేషన్లు ఆమోదించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణవ్యాప్తంగా బీసీ సంఘాలు బంద్ కొనసాగిస్తున్నాయి. ఉదయం నాలుగు గంటల నుంచే రోడ్లపైకి వచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జస్టిస్ ఫర్ బంద్ పేరిట చేపట్టిన బంద్‌లో అన్ని పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొంటున్నారు. అన్ని వర్గాల మద్దతుతో వ్యాపార వాణిజ్య సంస్థలు, స్కూల్స్, రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ నుంచి అత్యవసర సేవలకు మినహాయింపు కల్పించారు. వివిధ పార్టీల సీనియర్ నేతలు బంద్‌లో పాల్గొంటున్నారు. రోడ్లపైకి వచ్చి నినాదాలు చేస్తున్నారు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ..మిగతా 2లో



## కాంగ్రెస్‌కు సీపీఐ సంపూర్ణ మద్దతు

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు అండగా ఉంటామని ప్రకటన
హైదరాబాద్ మక్దూం భవన్‌లో టీపీసీసీ చీఫ్, సీపీఐ ముఖ్య నేతల భేటీ
బీజేపీ ప్రమాదకర శక్తిగా మారిందన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

03



02

## బీసీలపై జాతీయ పార్టీలది కపట ప్రేమ

రిజర్వేషన్ల పెంపు పై ఢిల్లీలో కొట్లాడాలి
రెండు జాతీయ పార్టీలు గల్లీలో డ్రామాలు చేస్తున్నాయి
బీజేపీ కాంగ్రెస్ బీసీలను మభ్యపెడుతున్నాయి
మాజీ మంత్రి హరీశ్ రావు

## వారందరికీ ఇండ్లు మంజూరు చేస్తాం

భారత్-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో బండి సంజయ్ పర్యటన
పంజాబ్‌లో వరద ముంపు ప్రాంతాల పరిశీలన
దెబ్బతిన్న గ్రామాలను సందర్శించిన కేంద్ర మంత్రి
సరిహద్దు ముంపు బాధితులకు అండగా బీఎస్ఎఫ్



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పంజాబ్ రాష్ట్రంలోని భారత్ పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా నిన్న పంజాబ్ లోని అమృత్సర్ విచ్చేసిన కేంద్ర మంత్రి ఈరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు గురుదాస్ పూర్ ..మిగతా 2లో

## మొగులయ్యకు కేటీఆర్ భరోసా..


బీఆర్ఎస్ నేత కేటీఆర్‌ను కలిసిన పద్మశ్రీ దర్శనం మొగులయ్య
కంటి చూపు సమస్య.. వైద్యానికి కేటీఆర్ పూర్తి భరోసా
హయత్‌నగర్ ఇంటి స్థలం వివాదంపై రంగారెడ్డి కలెక్టర్‌కు ఫోన్

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**
పద్మశ్రీ పురస్కార గ్రహీత, ప్రముఖ కిన్నెర వాద్య కళాకారుడు దర్శనం మొగులయ్యకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. ఆరోగ్యం, ఇంటి స్థలం సమస్యలతో ఇబ్బంది పడుతున్న మొగులయ్యకు అన్ని విధాలా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈరోజు కేటీఆర్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన మొగులయ్య, తన కష్టాలను చెప్పుకున్నారు. ఈ సందర్భంగా మొగులయ్య యోగక్షేమాలను కేటీఆర్ ..మిగతా 2లో



## సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

సీఎస్, సీఎంవో కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశం
కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి
సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దని హితవు



02

## ఇది ఉద్యోగ నియామక పత్రం కాదు.. నిరుద్యోగుల కన్నీళ్లు తుడిచే పత్రం

శిల్ప కళావేదికలో గ్రూప్-2 నియామక పత్రాల కార్యక్రమం
'రాజ్యసభలో బలం లేకున్నా తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్'
'రేవంత్ నేతృత్వంలో ఇందిరమ్మ రాజ్యం యువతకు ఆశ'
స్కిల్ యూనివర్సిటీతో ప్రైవేట్ రంగ ఉద్యోగాలకూ మార్గం
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**
హైదరాబాద్ శిల్పకళావేదికలో గ్రూప్2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాజ్యసభలో బలం లేకపోయినా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని ..మిగతా 3లో

# సంక్షోభం సృష్టిస్తేనే.. బీసీ రిజర్వేషన్ల పెంపు






మొదటిపేజీ తరువాయి

పాల్పడుతున్నాయి. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ లు బీసీ బంద్ కు మద్దతు తెలపటం నవ్వులాటలా ఉంది. బీజేపీ, కాంగ్రెస్ ల తీరు హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్టు అనిపిస్తుంది. బీసీ రిజర్వేషన్ల పై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు ప్రధాని కాళ్లు పట్టుకొనైనా రిజర్వేషన్లు సాధించాలి. 8 మంది ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తుంది. త్యాగాల ద్వారా తెలంగాణ ఏర్పడింది. అదే విధంగా బీజేపీ ఎంపీల పదవుల త్యాగాలతోనే బీసీ రిజర్వేషన్లకు తొలి అడుగు పడుతుంది. బీజేపీ ఎంపీలు నిర్లక్ష్యం వహిస్తే వారి ఇళ్లను దిగ్భంధిస్తాం. కాంగ్రెస్ పార్టీ కూడా స్వాంతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తుందని' మండిపడ్డారు.

రాజకీయ సంక్షోభం సృష్టిస్తేనే బీసీ రిజర్వేషన్ల పెంపు, బీజేపీ ఎంపీల ఇండ్లు ముట్టడి: కవిత

బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంట్ లో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు మాట్లాడం లేదని ప్రశ్నించారు. జనగణన సహా అన్ని అంశాల్లో ఇక్కడి కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తుందని కవిత అన్నారు. ఒకసారి 42 శాతం రిజర్వేషన్లు అని మరోసారి సవరణ అని, మరోసారి జీవో అంటూ మూడు సార్లు కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో టెక్నికల్ గా సరైన వాదనలు వినిపించకపోవటంతోనే కోర్టులలో వ్యతిరేక తీర్పులు వస్తున్నాయన్నారు. జీవో 9 విషయంలో కూడా ప్రభుత్వం సరైన వాదనలు వినిపించకపోవటంతోనే ఆ జీవోను కోర్టు కొట్టివేసిందన్నారు.

**బీసీ రిజర్వేషన్ల కోసం మరో ఉద్యమం**

బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ఉద్యమం తరహాలో మరో ఉద్యమం చేపడతామని కవిత అన్నారు. తెలంగాణ బీసీ బిడ్డలు రిజర్వేషన్ల కోసం పంతం పట్టారని చెప్పారు. వారి పంతం దేశంలోని బీసీలందరికీ మేలు జరిగేందుకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. తెలంగాణలో ఇప్పటికిప్పుడే ఎన్నికలు జరగాల్సిన అవసరమేముందని కవిత ప్రశ్నించారు. మహారాష్ట్రలో 5 ఏళ్లు, తమిళనాడు లో 10 ఏళ్ల పాటు ఎన్నికలు జరగలేదని... రిజర్వేషన్లు వచ్చాకే అక్కడ ఎన్నికలు నిర్వహించారని గుర్తు చేశారు. బిల్లులు చేయాల్సిన పార్టీలు బంద్ లో పాల్గొనటమేమిటని ప్రశ్నించారు. తమ లాంటి ప్రజాసంఘాలు పోరాటాలు చేస్తాయని... అధికారంలో ఉన్న పార్టీలు చట్టాలు చేయాలని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ లు బీసీ రిజర్వేషన్ల విషయంలో తెలివిగా మోసానికి పాల్పడుతున్నాయని మండిపడ్డారు. ఇకనైనా ఈమోసాలను ఆపి... చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్లు అమలు చేయించాలని డిమాండ్ చేశారు.

**రాజకీయ సంక్షోభం సృష్టిస్తేనే బీసీ రిజర్వేషన్ల పెంపు, బీజేపీ ఎంపీల ఇండ్లు ముట్టడి: కవిత**

యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్ మాట్లాడుతూ.. బీసీలు రాజ్యాధికారం కోసం 78 ఏళ్లుగా కొట్లాడుతున్నారని.. రాజకీయ పార్టీలు తమను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రపతి బిల్లులు పాస్ చేయకుండా బీజేపీ నాటకాలు ఆడుతుంటే, కాంగ్రెస్ పార్టీ డ్రామాలు చేస్తుందన్నారు. కులగణన చేయకుండా బీఆర్ఎస్ కూడా బీసీలను మోసం చేసిందన్నారు. ప్రధాన రాజకీయ పార్టీలకు పోటీగా బీసీలు మూడో ఫ్రంట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దొంగమాటలు చెప్పే పార్టీలకు బుద్ధిచెప్పే రోజు త్వరలోనే వస్తుందన్నారు. ఆందోళనలో తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

**ఆటోలతో ర్యాలీగా ఖైరతాబాద్ చౌరస్తాకు**

బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పిలుపునిచ్చిన తెలంగాణ బంద్ లో పాల్గొనేందుకు శనివారం ఉదయం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయం నుంచి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇతర నాయకులు ఆటోలతో ర్యాలీగా బయల్దేరారు. ఖైరతాబాద్ చౌరస్తాలో గంటపాటు మానవహారం నిర్మించి బీసీల రిజర్వేషన్ల పెంపునకు మద్దతు ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల పెంపు సాధించే వరకు ఉద్యమాన్ని వీడేది లేదని కవిత తేల్చిచెప్పారు.

**బీసీలకు బాసటగా కవిత కుమారుడు ఆదిత్య**

**బీసీ రిజర్వేషన్ల పెంపు బంద్ కు కవిత తనయుడు ఆదిత్య మద్దతునిచ్చారు. తన తల్లి కవితతో కలిసి ఖైరతాబాద్ చౌరస్తాలో బీసీల మద్దతుగా ఆందోళనలో పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అవసరం ఉందని.. ఈ మార్పును మన దగ్గరి నుంచే మొదలు పెట్టాలని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే ఎక్కువ మంది యువతకు అవకాశాలు వస్తాయన్నారు. స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగాల్లోనూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనన్నారు. యువతే ఫ్యూచర్ అని.. బీసీల కోసం తన తల్లి చేస్తున్న ఉద్యమాలకు ప్రతి ఒక్కరు మద్దతునివ్వాలన్నారు.**

# స్తంభించిన తెలంగాణ

మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతున్నారు. వివిధ ప్రాంతాల్లో ఏర్పడ్డ జేఏసీలు ఆ ప్రాంతాల్లో బంద్ ప్రశాంతంగా జరిగే చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్‌లు బయటకు రాకుండా డిపోల ముందు ఉదయం నుంచి బైఠాయించారు. దీంతో అన్ని ప్రాంతాల్లో బస్‌లు డిపోలకు మాత్రమే పరిమితం అయ్యాయి. బైక్, ట్యాక్సీ సేవలకు మాత్రం నిరసనకారులు మినహాయింపు ఇచ్చారు. బీసీ రిజర్వేషన్ సాధనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా బీసీ సంఘాలు రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే బిల్లు చట్ట రూపం దాల్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని డిమాండ్ చేస్తున్నాయి. అసెంబ్లీలో తీసుకొచ్చిన బిల్లు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉంది. చేసిన ఆర్డినెన్స్‌కు గవర్నర్ కూడా ఆమోదం తెలపలేదు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్9ను నిలుపుదల చేస్తూ కోర్టులు స్టే విధించాయి. ఇలా ఇరు రాష్ట్రాలు బీసీల రిజర్వేషన్ కోసం చిత్తశుద్ధితో పని చేయడం లేదని బీసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఆ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు బంద్‌కు పిలుపునిచ్చాయి. బీసీ సంఘాల పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా బంద్ వాతావరణం కనిపిస్తోంది. బంద్‌కు అన్ని పార్టీల మద్దతు ఇచ్చాయి. కేంద్రం కోర్టులో బీసీ బంతి ఉందని, తాము అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని కానీ కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఆ కారణంతోనే వారు కూడా ఈ బంద్‌లో పాల్గొంటున్నారు. స్వయంగా పీసీసీ చీఫ్ ఈ బంద్‌లో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడమే అసలు సమస్యకు కారణమని బీజేపీ ఆరోపిస్తోంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీ సంఘాలు ఉద్యమిస్తున్నాయని చెబుతూ బీజేపీ నేతలు కూడా బంద్‌లో పాల్గొంటున్నారు. ఎంపీ ఈటల రాజేందర్ స్వయంగా బీసీ సంఘాలతో కలిసి రోడ్డుపై ధర్నా చేశారు. బీసీలకు రాజ్యాధికారం వచ్చినంత వరకు పట్టు వీడొద్దని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్లే కోర్టుల్లో ఎదురు దెబ్బ తగిలిందని, కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడం లేదని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం రెండూ ప్రజలను, బీసీ జనాలను మోసం చేస్తున్నాయని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. రెండు ప్రభుత్వాలకు బుద్ధి రావాలని, ప్రజల ఆవేశం అర్థం చేసుకోవాలని ఈ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది. కవిత కూడా ఈ బంద్‌కు మద్దతు ప్రకటించారు.



**ప్రయాణికుల అవస్థలు**

బంద్ కారణంగా ఎక్కడి బస్‌లు అక్కడే ఆగిపోయాయి. డిపోల ముందే బీసీ సంఘాలు బైఠాయించడంతో బస్‌లు కదల్లేదు. దీంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఉదయం నుంచి ఆఫీసులకు, దూర ప్రయాణాలకు వెళ్లే వాళ్లకు సమస్యలు తప్పడం లేదు. పండుగపూట ప్రయాణాలు చేసే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. వీకెండ్‌లో ఊళ్లు వెళ్లే వాళ్లు కూడా ఇబ్బంది పడుతున్నారు. అందరూ రైల్వేస్టేషన్‌లవైపు పరుగులు తీస్తున్నారు. ప్రైవేటు క్యాబ్‌లను ఆశ్రయిస్తున్నారు.

# వారందరికీ ఇండ్లు మంజూరు చేస్తాం

మొదటిపేజీ తరువాయి

జిల్లాలోని భారత సరిహద్దుకు ఆనుకుని ఉన్న గ్రామాలను సందర్శించారు. ఇటీవల వచ్చిన భారీ వరదల పంజాబ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం దాదాపు 23 జిల్లాలు వరద ప్రభావితమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,097 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. 3,88,092 మంది ప్రజలు వరదలవల్ల నష్టపోయారు. 56 మంది మరణించారు. 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఇదులో దాదాపు 3 లక్షల ఎకరాల పంట పూర్తిగా దెబ్బతిన్నది. భారీగా ఆస్తి, పశు సంపద నష్టం సంభవించింది. 10 వేలకు పైగా ఇండ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. మరోవైపు పంజాబ్ లో వరదలతో గురుదాస్ పూర్ జిల్లా అత్యధికంగా నష్టపోయింది. ఈ జిల్లాలో 329 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. ఈ ఒక్క జిల్లాలోనే 1.45 వేల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. 87 వేల 569 ఎకరాల్లో పంట పూర్తిగా దెబ్బతిన్నది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గురుదాస్ పూర్ జిల్లాలో పర్యటించారు. ప్రధానంగా ఈ జిల్లా భారతపాకిస్తాన్ సరిహద్దులో ఉన్న 11 గ్రామాలను సందర్శించారు. దేరాబాబాద్ నానక్ ప్రాంతంలోని నంగ్లీ, ఘనియక్ బేట్, గురుచుక్, సమురాయ్, తపాలా, రన్ సేక్ తల్లాన్, డాబుర్జీ, ధర్, రహమద్ బాద్, మష్రాలా, నబీ నగర్, బరై గ్రామాలు ఇందులో ఉన్నాయి. తొలుత నంగ్లీ గ్రామంలో పర్యటించారు. ఈ గ్రామం పూర్తిగాట బీఎస్ఎఫ్ అధికారుల పహారాలో ఉంది. వరదలవల్ల ఈ గ్రామ ప్రజల ఇండ్లల్లోకి దాదాపు 20 అడుగుల మేరకు నీళ్లు వచ్చాయని, బాధితులందరికీ సురక్షితంగా పునరావాసా కేంద్రాలకు తరలించి భోజన, వసతిసహా కనీస సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఈ సదర్భంగా బీఎస్ఎఫ్ అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు వివరించారు. వారితో కలిసి దేశ సరిహద్దు ఫెన్సింగ్ వరకు వెళ్లారు. ఆ ప్రాంతంలో జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. బైనాక్యులర్స్ ద్వారా వరద ముంపు దృశ్యాలను వీక్షించారు. ఫెన్సింగ్ అవతలి వైపు పాకిస్తాన్ సైనికులు ఎవరూ కన్పించకపోవడంతో ఇదే విషయాన్ని బీఎస్ఎఫ్ సిబ్బందిని అడిగారు. వరదలు రావడంతో సరిహద్దుకు ఆవతల గస్తీ కాస్తున్న పాకిస్తాన్ సైనికులు పత్తా లేకుండా పోయారని తెలిపారు. వెంటనే కేంద్ర మంత్రి స్పందిస్తూ వానలు, వరదలను లెక్క చేయకుండా నిరంతరం గస్తీ కాయడమే కాకుండా బాధితులను రక్షిస్తూ వారికి అన్ని విధాలా అండగా ఉన్న బీఎస్ఎఫ్ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సిబ్బందితో ముచ్చటించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలను కొనియాడారు. వారితో కలిసి సెల్ఫీ దిగారు. అనంతరం నంగ్లీ గ్రామ రైతులను కలిశారు. వారి బాధలను విన్నారు. అక్కడి నుండి నేరుగా గురుచుక్ వెళ్లారు. రావి నది వరదలతో ఆ గ్రామంలోని పంటలన్నీ పూర్తిగా ధ్వంసమవడమే కాకుండా కిలోమీటర్ల మేరకు ఆ భూముల్లో మేటలు వేసి సాగుకు పనికి రాకుండా పోయిన దృశ్యాలను చూశారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారు పడుతున్న బాధలను, జరిగిన నష్టాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు, అధికారులు ముంపు ప్రాంతాల్లో పర్యటించారా? లేదా? అని అడిగితే ''ఒక్క మంత్రి, అధికారి కానీ ఇంతవరకు తమ గ్రామంలోకి అడుగు పెట్టలేదని స్థానిక రైతులు వాపోయారు. ఈ గ్రామంలో పర్యటిస్తున్న తొలి మంత్రి మీరేనని, కేంద్రమే ఆదుకోవాలని మొరపెట్టుకున్నారు. రెండేళ్లపాటు పంటలు సాగు చేసుకోవడానికి కూడా భూములు పనికిరావని, అన్ని విధాలా సాయం అందించాలని కోరారు. కేంద్ర మంత్రి పర్యటించిన ఇతర గ్రామాల్లోనూ ప్రజలంతా దాదాపు ఇదే బాధను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా గురుచుర్, సమురయ్, ఘనియక్ బేట్, రన్ సేక్ తల్లాన్ గ్రామాల ప్రజలతో కేంద్ర మంత్రి మాట్లాడారు. ఆయా గ్రామాల్లోని వరద బాధితులకు నెలకు సరిపడా బియ్యం, పప్పు, మసాలా దినసులతో కూడిన 'మోడీ కిట్ల'ను కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా అందజేశారు. అనంతరం ఆయా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వరద ముంపు బాధితులు తీవ్రమైన కష్టాల్లో ఉన్న విషయాన్ని కేంద్రం గుర్తించిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదేశాలతోనే పంజాబ్ ప్రజలకు భరోసా ఇచ్చేందుకే తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. అన్నదాతలెవరూ ఆందోళన చెందవద్దన్నారు. నష్టపోయిన పంజాబ్ రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.1600 కోట్ల తక్షణ సాయం విడుదల చేసినట్లు తెలిపారు. ఇవిగాకుండా రూ.1200 కోట్ల ఎస్డీఆర్ఎఫ్ నిధులు సైతం రాష్ట్రం వద్దే ఉన్నాయని గుర్తు చేశారు. వరదల్లో ఇండ్లు కోల్పోయిన వారందరికీ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆస్తి, పంట, ఇతరత్రా నష్టాలపైనా పూర్తి నివేదిక వచ్చాక ప్రజలకు తగిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. నిరాశ్రయులకు తక్షణ సాయంగా బియ్యం, పప్పు, ఉప్పు, మసాల దినుసులతో కూడిన 'మోడీ కిట్స్' ను అందిస్తున్నట్లు తెలిపారు. వరదలవల్ల పంజాబ్ కు ముఖ్యంగా గురుదాస్ పూర్ జిల్లాకు జరిగిన నష్టాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీకి నివేదించబోతున్నట్లు పేర్కొన్నారు. కష్టకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోవడం బాధాకరమన్నారు. అయినప్పటికీ పంజాబ్ ప్రజలు ఆధైర్యపడొద్దని, ఆందోళన చెందాల్సిన అవసరమే లేదన్నారు. మోడీ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, మోడీ ఆదేశాల మేరకు ఆ భరోసా ఇచ్చేందుకే తాను పంజాబ్ కు విచ్చేసినట్లు వివరించారు. మరోవైపు పంజాబ్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ పర్యటన సాయంత్రం పొద్దుపోయే వరకు కొనసాగనుంది.



# సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

- **సీఎస్, సీఎంవో కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశం**
- **కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి**
- **సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దని హితవు**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా, కొందరు అధికారుల పనితీరులో మార్పు రావడంలేదంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమలులో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావొద్దని హితవు పలికారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని ఆయన అన్నారు.ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశం చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుని, పనుల పురోగతిని సమీక్షించాలని సూచించారు. కీలకమైన ఫైళ్లు, పనులు ఎక్కడా నిలిచిపోకూడదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టేందుకు వెంటనే కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఇక నుంచి అధికారులు ప్రతి వారం నివేదిక సమర్పించాలని ఆయన ఆదేశించారు.



# బీసీలపై జాతీయ పార్టీలది కపట ప్రేమ

- **రిజర్వేషన్ల పెంపు పై ఢిల్లీలో కొట్లాడాలి**
- **రెండు జాతీయ పార్టీలు గల్లీలో డ్రామాలు చేస్తున్నాయి**
- **బీజేపీ కాంగ్రెస్ బీసీలను మభ్యపెడుతున్నాయి**
- **మాజీ మంత్రి హరీశ్ రావు**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

కాంగ్రెస్, బీజేపీలు బీసీలపై కపటి ప్రేమ కురిపిస్తున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రిజర్వేషన్ల పెంపు పై ఢిల్లీలో కొట్లాడాల్సిన రెండు జాతీయ పార్టీలు బీసీలను మభ్యపెడుతూ గల్లీలో డ్రామాలు చేస్తున్నాయి.. బీసీలను అవమానిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. బీజేపీ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉంది. ఈ రెండు పార్టీలు మద్దతు ఇచ్చాక, బీసీ రిజర్వేషన్ల పెంపు ఆపే వారు ఎవరు? పార్లమెంట్‌లో బీజేపీకి 240 మంది ఎంపీలు, కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీల బలం ఉంది. రిజర్వేషన్ల బిల్లు పెంపును అడ్డుకునేది ఎవరు? ఆరుసార్లు జనాభా లెక్కింపు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏనాడు బీసీ గణన చేయలేదు. బీజేపీ అయితే ఏకంగా జనగణనను నాలుగేళ్లుగా వాయిదా వేస్తూ వస్తున్నది. గడిచిన 35 ఏళ్ళల్లో ఈ దేశాన్ని కాంగ్రెస్ 15 ఏళ్లు, బిజెపి 17 ఏళ్లు పాలిస్తే ఏనాడు ఈ రెండు పార్టీలకు బీసీలు గుర్తుకు రాలేదు. కానీ ఇప్పుడు రెండు జాతీయ పార్టీలు బీసీలపై కపట ప్రేమతో నటిస్తున్నాయని హరీశ్‌రావు తెలిపారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఉండాలని 2005లోనే కోరిన దేశంలోనే ఏకైక నేత కేసీఆర్. రిజర్వేషన్లు పెంచాలని రెండుసార్లు అసెంబ్లీలో తీర్మానం చేసి పంపారు. స్వయంగా ప్రధానిని కలిసి విజ్ఞప్తిచేశారు. అయినా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చలనం రాలేదు. ఇప్పటికీ రిజర్వేషన్లు పెంచలేదు, బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయలేదు. "జితాని అబాది ఉట్నా హక్" అని నినదించే రాహుల్ గాంధీ పార్లమెంట్లో ప్రైవేట్ మెంబర్ బిల్లు ఎందుకు పెట్టడం లేదు? కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌తో పాటు మిగతా బీజేపీ ఎంపీలు ఎందుకు కేంద్రంపై ఒత్తిడి తేవడం లేదు? రాజకీయ లబ్ధి పొందేందుకు ఇప్పుడు ఒకరిని మించి ఇంకొకరు నటిస్తున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్ల పెంపు సాధించాల్సింది పోయి కాలయాపన చేస్తున్నాయి. ఏ పార్టీ బిల్లు పెట్టినా దానికి బిఆర్ఎస్ పూర్తి మద్దతు ఉంటుంది. ఎలాంటి పోరాటానికైనా బిఆర్ఎస్ కలిసి వస్తుంది. ఇప్పటికైనా గల్లీలో డ్రామాలు కట్టిపెట్టి.. ఢిల్లీ వేదికగా బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పోరాటం మొదలు పెట్టాలని కాంగ్రెస్, బిజెపి లను డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# మొగులయ్యకు కేటీఆర్ భరోసా..

మొదటిపేజీ తరువాయి

అడిగి తెలుసుకున్నారు. కొంతకాలంగా తన కంటిచూపు మందగించిందని, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్నానని మొగులయ్య చెప్పడంతో కేటీఆర్ వెంటనే స్పందించారు. హైదరాబాద్‌లోని ప్రఖ్యాత ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్యం అందించే బాధ్యతను తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అనంతరం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం తనకు హయత్‌నగర్ మండలంలో కేటాయించిన 600 గజాల స్థలం విషయంలో కొందరు వ్యక్తులు సృష్టిస్తున్న ఇబ్బందులను మొగులయ్య కేటీఆర్‌కు వివరించారు. వారు కోర్టు కేసులతో వేధిస్తున్నారని, తాను నిర్మించుకున్న చిన్న గదిని సైతం కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తక్షణమే స్పందించిన కేటీఆర్, అక్కడికక్కడే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. మొగులయ్యకు కేటాయించిన భూమి విషయంలో న్యాయం చేయాలని, ఆయనకు, ఆయన కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలని సూచించారు. న్యాయపరమైన కేసులను ఎదుర్కొనేందుకు కూడా పార్టీ తరఫున సహాయం అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.ఒకప్పుడు అడవుల్లో కిన్నెర వాయించుకునే తనను గుర్తించి, ప్రపంచానికి పరిచయం చేసింది నాటి ముఖ్యమంత్రి కేసీఆరే అని మొగులయ్య గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ అందించిన ప్రోత్సాహం వల్లే తనకు పద్మశ్రీ పురస్కారం దక్కిందని, ఆయన చేసిన మేలును ఎప్పటికీ మరువలేనని కృతజ్ఞతలు తెలిపారు.





## కాంగ్రెస్ కు సీపీఐ సంపూర్ణ మద్దతు

- **కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు అండగా ఉంటామని ప్రకటన**
- **హైదరాబాద్ మక్దూం భవన్‌లో టీపీసీసీ చీఫ్, సీపీఐ ముఖ్య నేతల భేటీ**
- **బీజేపీ ప్రమాదకర శక్తిగా మారిందన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీకి దాని మిత్రపక్షమైన సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన విజ్ఞప్తికి సీపీఐ నేతలు సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మక్దూం భవన్‌లో ఇరు పార్టీల నేతలు సమావేశమయ్యారు. ఈ భేటీలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ నాయకులు కె.నారాయణ, చాడ వెంకట్ రెడ్డి తదితర ముఖ్య నేతలతో చర్చలు జరిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో పాటు, బీసీ బంద్ నిర్వహణ అంశాలపై వీరి మధ్య ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, "మిత్రపక్షాల ఐక్యతే మా బలం. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సీపీఐ మద్దతుగా నిలుస్తోంది. ఈ స్నేహం భవిష్యత్తులోనూ కొనసాగుతుంది. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారు" అని ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, కాంగ్రెస్‌తో తమ పొత్తు 2023 నుంచి కొనసాగుతోందని గుర్తుచేశారు. "మహేశ్ కుమార్ గౌడ్ మా మద్దతు కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అండగా ఉంటూనే, అవసరమైనప్పుడు నిర్మాణాత్మక సూచనలు ఇస్తున్నాం" అని తెలిపారు. బీజేపీ దేశానికి ప్రమాదకర శక్తిగా మారిందని, బీఆర్ఎస్ బీజేపీకి అనుబంధ సంస్థగా మారే ప్రమాదం కనిపిస్తోందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. అందుకే కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నామని స్పష్టం చేశారు.

### ఇది ఉద్యోగ నియామక పత్రం కాదు..
## నిరుద్యోగుల కన్నీళ్లు తుడిచే పత్రం

**మొదటిపేజీ తరువాయి**



గుర్తుచేశారు. "తెలంగాణ వచ్చాక పదేళ్లు ఒక కుటుంబం కోసమే పరిపాలన సాగింది. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యం యువతకు ఉద్యోగాలు కల్పించడంపై దృష్టి పెట్టింది" అని అన్నారు. ఇప్పటికే గ్రూప్1 ఉద్యోగాలు ఇవ్వగా, ఇప్పుడు గ్రూప్2 నియామక పత్రాలు అందజేస్తున్నామన్నారు. ఇది ఇందిరమ్మ ప్రభుత్వం సంకల్పానికి ప్రతీక అని చెప్పారు. "పదేళ్లు అధికారంలో ఉన్న వారు ఇలాంటి నియామకాలు చేయలేకపోయారు. మేము చేయకుండా అడ్డంకులు సృష్టించారు. అయినా యువత నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం" అని భట్టి పేర్కొన్నారు. "ఇవాళ మేము ఇస్తున్నవి కేవలం నియామక పత్రాలు కావు, నిరుద్యోగ యువకుల తల్లిదండ్రుల కన్నీళ్లు తుడిచే పత్రాలు" అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితం కాకుండా, కార్పొరేట్ రంగాల్లో కూడా అవకాశాలు పెంచేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.

## ఒకవైపు అడ్డుకుంటూ.. మరోవైపు బంద్‌లో పాల్గొంటారా?

- **స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్రవ్యాప్త బంద్**
- **ఆందోళనలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ**
- **బీసీ రిజర్వేషన్లు ఆగడానికి బీజేపీనే కారణమని ఆరోపణ**
- **గవర్నర్ సంతకం చేయకుండా బిల్లును కేంద్రానికి పంపారన్న మంత్రి**
- **బంద్‌లో పాల్గొంటూ బీజేపీ డ్రామాలు ఆడుతోందని విమర్శ**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ బీజేపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రిజర్వేషన్ల అమలును అడ్డుకున్నదే బీజేపీ అని, ఇప్పుడు అదే పార్టీ బంద్‌లో పాల్గొంటూ డ్రామాలు ఆడుతోందని ఆమె ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో బీసీ జేఏసీ ఈరోజు రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్‌కు మద్దతుగా మంత్రి కొండా సురేఖ, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌తో కలిసి రేత్‌ఫైల్ బస్టాండ్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ బీజేపీ తీరుపై మండిపడ్డారు. తమ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో పూర్తి చిత్తశుద్ధితో ఉందని కొండా సురేఖ స్పష్టం చేశారు. "సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము చట్టసభల్లో బిల్లును ఆమోదించి, ఆర్డినెన్స్ కూడా జారీ చేశాం. గవర్నర్ గారు ఒక్క సంతకం పెట్టి ఉంటే ఈ సమస్యే ఉండేది కాదు. కానీ, బిల్లును ఆపాలనే కుట్రతోనే దానిని కేంద్రానికి పంపారు" అని ఆమె ఆరోపించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వం జీవో జారీ చేస్తే, బీజేపీ నేతలే కోర్టుకు వెళ్లి దానికి అడ్డుపడ్డారని ఆమె గుర్తుచేశారు. ఒకవైపు చట్టపరంగా అడ్డంకులు సృష్టిస్తూ, మరోవైపు ఇప్పుడు బీసీల కోసం చేపట్టిన బంద్‌లో పాల్గొనడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మంత్రి కొండా సురేఖ విమర్శించారు.



# 42%రిజర్వేషన్లు బీసీలకు కల్పించాలి

- **బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్.**

**చిట్యాల,అక్టోబర్ 18(ప్రజాస్వరం):**

బిసిసంఘాల బందుకి భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ఇస్తూ శనివారం చిట్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అన్ని వ్యాపార సంస్థలను, విద్యా సంస్థలను బందు చేయించడం జరిగింది , అనంతరం చిట్యాల కేంద్రంలోని చౌరస్తా సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అనంతరం బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ. బీసీలకి 42% రిజర్వేషన్ అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి జీవో 9 అది అమలు కాదని తెలిసినా కూడా బీసీ నాయకులను ప్రజలను మభ్యపెట్టే విధంగా ఈ ఎన్నికలను నిర్వహించకుండా పబ్బం గడపాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలాడుతూ, కామారెడ్డిలో ఇచ్చినటువంటి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే విధంగా జీవో 9 నీ తీసుకొచ్చిందన్నారు, అదేవిధంగా 42% శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అమలు చేయాలని డిమాండ్ చేశారు, 42% రిజర్వేషన్లు బీసీలకు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుపడుతూ, కేంద్ర ప్రభుత్వం పై నిందలు వేస్తుంది అని బీసీల సంక్షేమం కోసం అనుక్షణం పాటుపడేది బిజెపి మాత్రమే కేవలం తమ స్వార్ధ రాజకీయాల కోసం బీసీలను ఉపయోగించుకునేది కాంగ్రెస్ & బీఆర్ఎస్ అని అన్నారు, ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు భారతీయ జనతా పార్టీ పోరాడుతూనే ఉంటుందని,తప్పకుండా 42% రిజర్వేషన్స్ అమలు చేసి తీరాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మండల నాయకులు గుండ సురేష్ ,చెక్క నరసయ్య,రాయిని శ్రీనివాస్, మైదము శ్రీకాంత్,వల్లాల ప్రవీణ్,కేంసారపు ప్రభాకర్,చింతల రాజేందర్,ఉమ్మనవేణి రాజేష్,కలవచర్ల కిషోర్,శ్రీహరి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.







## షాబాద్ లో బంద్ ప్రశాంతం


- **మద్దతు తెలిపిన అన్ని పార్టీలు**
- **హాజరైన ఏం ఎల్ ఏ కాలే యాదయ్య**
- **42 శాతం రిజర్వేషన్లు సాధించి తీరుతాం బీసీ సంఘాలు**

**షాబాద్,అక్టోబర్18 (ప్రజాస్వరం):**

షాబాద్ మండల కేంద్రంలో అన్ని పార్టీలు కలిసి తెలంగాణ బందును ప్రశాంతంగా నిర్వహించాయి.ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి సి లకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కట్టుబడి ఉందన్నారు .ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ ల నాయకులు పాల్గొని డప్పు వైద్యులతో పోతురాజు విన్యాసాల మధ్య షాబాద్ చేరుకొని తమ మద్దతును,అభిప్రాయాలను వ్యక్తం చేసారు. కేంద్రం రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయలేదంటే లేదంటే ఎన్నికలకు వెళ్ళే అర్హత లేదని అన్నారు. బి సి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పరచడానికి ప్రభుత్వం మరింత కృషి చేయాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం బి సి లకు అన్యాయం చేస్తున్నట్లు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నేతలు పాల్గొని బందును విజయవంతం చేశారు.

## ట్రాక్టర్ కింద పడి ఉద్యోగిని మృతి


**వలిగొండ,అక్టోబర్ 18(ప్రజాస్వరం):**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని వర్కట్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వర్కట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగారం సబ్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం సుజాత శనివారం గొల్నే పల్లి బూరుగడ్డలో విధులు నిర్వహించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వచ్చి తిరుగు ప్రయాణంలో తన స్కూటీపై తన కుమారుడిని తీసుకొని ఇంటికి వెళుతుండగా రాముల .వారి గుడి సమీపంలో టాక్టర్ ట్రాలీ కిందపడి ఆమె అక్కడికక్కడే మృతి చెందగా. కుమారునికి కాలు విరిగింది. వర్కట్ పల్లి ప్రజలు ఆమె మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. సమాచారం తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై యుగేందర్ గౌడ్ తెలిపారు.

## మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ – నారాయణ స్కూల్స్ , ఖమ్మం జోన్

**ఖమ్మం,అక్టోబర్ 18 (ప్రజాస్వరం):**




నారాయణ స్కూల్స్ ఖమ్మం జోన్ ఆధ్వర్యంలో చాంప్స్ మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ ను 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఘనంగా నిర్వహించబడింది.ఈ పోటీలో ఖమ్మం, సత్తుపల్లి,పాల్వంచ బ్రాంచుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ వాగ్దాటి, ఆత్మ విశ్వాసం మరియు ప్రసంగ నైపుణ్యాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీమతి పొంగూరి రమాదేవి , జీఎం శ్రీ గోపాల్ రెడ్డి , ఏజీఎమ్ శ్రీ రామ్కీ , చాంప్స్ ఆర్ అండ్ డి హెడ్ స్వాతి లక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.ఆర్ఐ శ్రీ క్రాంతి కుమార్ ప్రత్యేక అతిథిగా పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు . పోటీని న్యాయ నిర్ణేతలుగా నాలుగు ప్రతిష్టాత్మక జ్యూరీలు తీర్మానించారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రవీణ్,నీలిమ కోఆర్డినేటర్ల కృషి ప్రశంసనీయం.ప్రిన్సిపాల్స్ అమల,రేఖ,రామ్ మూర్తి , నరసింహరావు లతో పాటు వైస్ ప్రిన్సిపాల్స్ మరియు అకడెమిక్ డీన్స్ విద్యార్థులను ప్రోత్సహించారు.అందరూ కలిసి విజేతలకు అభినందనలు తెలియజేశారు. నారాయణ విద్యాసంస్థలు విద్యార్థుల్లో కేవలం పాఠ్య జ్ఞానం మాత్రమే కాకుండా వేదికపై ధైర్యంగా మాట్లాడే సామర్థ్యం,వాక్చాతుర్యం, నాయకత్వ లక్షణాలు,సమన్వయ నైపుణ్యాలు కూడా పెంపొందించడంలో ఎల్లప్పుడూ ముందుంటాయి.మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ విద్యార్థుల ఆత్మవిశ్వాసం , డైస్ ఫియర్ తొలగించడం , మరియు సమూహ సమన్వయంకు గొప్ప వేదికగా నిలిచింది.ప్రతి పాల్గొన్న విద్యార్థి తన ప్రతిభతో పాటు లీడర్షిప్ స్పిరిట్ ప్రదర్శించాడు.

### ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లతో 50 శాతం దాటినప్పుడు
## బిసి రిజర్వేషన్లకు అడ్డంకి ఎందుకు

- **ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ**

**హైదరాబాద్ అక్టోబర్ 18(ప్రజాస్వరం):**



బిసి రిజర్వేషన్ల అంశం బలహీనవర్గాల డిమాండ్ అని మంద కృష్ణ మాదిగ తెలిపారు. బిసి రిజర్వేషన్లు తెలంగాణ పౌర సమాజం అంగీకరిస్తున్న అంశమని, తెలంగాణ సంపూర్ణ బంద్‌తో దేశానికి సంకేతం పంపినట్లుగా ఉందని పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్ల కోసం చేసిన ధర్నాలో మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అగ్రకులాల పేదల పేరుతో ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు అమలు చేశారని, ఇడబ్లుఎస్ రిజర్వేషన్లలో భాగంగా పది శాతం అమలు చేస్తున్నారని, అగ్రకులాల పేదల జనాభాకు మించి రిజర్వేషన్ల అమలు జరుగుతోందని మండిపడ్డారు. ఇడబ్లుఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చినప్పుడే 50 శాతం రిజర్వేషన్లు దాటిపోయాయని, 50 శాతం రిజర్వేషన్లు నిబంధన బిసి ప్రజలకు మాత్రమేనా? అని ప్రశ్నించారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లతో 50 శాతం దాటినప్పుడు బిసి రిజర్వేషన్ల కోసం అడ్డంకి ఎందుకు అని అడిగారు. ఇడబ్లుఎస్ రిజర్వేషన్లకు రాని అడ్డంకులు బిసి రిజర్వేషన్లకు ఎందుకు అని నిలదీశారు. రాష్ట్రానికి ఒకతీరుగా రిజర్వేషన్ల అంశం ఉండొద్దని, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అన్ని పార్టీలు అంగీకరించాల్సిన పరిస్థితి ఏర్పండిందన్నారు. తమిళనాడులో అడ్డుకోనప్పుడు తెలంగాణలో అడ్డుకోవడం న్యాయమా? అని మంద కృష్ణ ప్రశ్నించారు.

## బీసీ రిజర్వేషన్లను సాధించి తీరుతాం

**భూపాలపల్లి,అక్టోబర్ 18, (ప్రజాస్వరం):**

బీసీ రిజర్వేషన్ల విషయంలో దోబూచులాటలాడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచైన బీసీ రిజర్వేషన్లను సాధించి తీరుతామని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. శనివారం బంద్ ఫర్ జస్టిస్ పేరిట బీసీ జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా హన్మకొండ యూనివర్సిటీలోని ఎస్ డి ఎల్ సిలో గల మహాత్మా జ్యోతిబాపూలే దంపతుల విగ్రహానికి మహేందర్ గౌడ్ పూలమాల వేశారు. అనంతరం యూనివర్సిటీ క్రాస్ వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించేందుకు సకలజనులు బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్ లో పాల్గొన్నారన్నారు.బీసీల రిజర్వేషన్ల విషయంలో అగ్రవర్ణాల పార్టీలు రాజకీయ కుట్రలు చేస్తున్నాయని,కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం మాట ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ అమలులో భాగంగా బీసీలకు రిజర్వేషన్లను కల్పించడంలో విఫలమైందన్నారు.సమగ్ర కులగణనను మొదలుకొని బీసీ రిజర్వేషన్ల బిల్లును రాష్ట్రపతికి పంపించడం..ఆ బిల్లు పెండింగ్ లో ఉండగానే..మరో ఆర్డినెన్స్ తేవడం..ఆ ఆర్డినెన్స్ గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉండగానే..జీవో 9 ని తీసుకురావడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఘోరా తప్పిదమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అంటూనే కాంగ్రెస్ ప్రభుత్వం..5 శాతం ఉన్న రెడ్డిలకు ఎక్కువగా ప్రాధాన్యతనిస్తుందని,బీసీలపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో బీసీని ముఖ్యమంత్రిని చేయాలన్నారు.అలా చేసినప్పుడే బీసీలకు సముచిత న్యాయం దక్కుతుందన్నారు.అదేవిధంగా బీసీ ప్రధానిగా చెప్పుకుంటున్నా నరేంద్ర మోడీ బీసీల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నాడని, బీసీల పాపం బిజెపికి తగులుతుందని,బ్రాహ్మణ ఆర్ఎస్ఎస్ చెప్పు చేతుల్లో పనిచేస్తున్న బిజెపి బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని మండిపడ్డారు.బంద్ ఫర్ జస్టిస్ బీసీ జేఏసీ బంద్ పిలుపులో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకత్వం ప్రధాని నరేంద్ర మోడీని ఒప్పించి బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్లో చేర్పించి రాజ్యాంగ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇప్పటివరకు కేంద్రంలో మంత్రిత్వ శాఖ కూడా ఏర్పాటు చేయలేని బిజెపి బీసీలంటే బానిసలుగా చూస్తుందన్నారు. ఇప్పటికైనా దేశంలో కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బీసీలు రాణించాలంటే చట్టసభలలో రిజర్వేషన్లను ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని, ఇందుకు బిజెపి రాజ్యసభ సభ్యుడు, బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆర్ కృష్ణయ్య ప్రధాని నరేంద్ర మోడీని ఒప్పించే బాధ్యతను తీసుకోవాలన్నారు. లేకుంటే రాష్ట్రంలో బిజెపిని బొంద పెట్టడం ఖాయమన్నారు. బీసీ రిజర్వేషన్లను 33 శాతం నుంచి 18 శాతానికి కుదించిన బీఆర్ఎస్ పార్టీ బంద్ లో పాల్గొని బీసీ సమాజానికి ఏం సందేశం ఇచ్చిందని ప్రశ్నించారు. సకల జనులు కలిసి బీసీ జేఏసీ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపినందుకు మహేందర్ గౌడ్ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్లను రాజకీయ కోణంలో ఆలోచించకుండా..అన్ని పార్టీలు ఏకమై బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కృషి చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి నరేంద్ర మోడీని ఒప్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం హన్మకొండ యూనివర్సిటీ నుండి ములుగు క్రాస్ రోడ్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.






## బీజేపీ రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ సవరణ బాధ్యత

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే

- **సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకురాలు గీత**

**వికారాబాద్, అక్టోబర్ 18(ప్రజా స్వరం) :**

బిసి రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ సవరణకై తెలంగాణ రాష్ట్ర బంద్ సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం చేపట్టిన బంద్ లో సీపీఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకురాలు వై గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బిసి రిజర్వేషన్ బిల్లు అమలు కొరకు రాజ్యాంగ సవరణకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేయాలి అని అన్నారు. రాష్ట్ర గవర్నర్ కానీ అటు కేంద్ర ప్రభుత్వం కానీ పట్టించుకోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా బీసీ ప్రజానీకం పరిస్థితి ఉందన్నారు. జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు వివిధ రాజకీయ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలుగానే కొనసాగుతున్నారు కానీ రాజ్యాధికారం వైపు ప్రయాణించడం లేదు అని తెలిపారు. రిజర్వేషన్ల అమలుతోనైనా బీసీలు అభివృద్ధి చెందే అవకాశం ఉన్నప్పటికీ అధికారంలో ఉన్న పాలకవర్గ పార్టీలు అందుకు కృషి చేయడం లేదు అని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కై రాజ్యాంగ సవరణ చేసి తమ సామాజిక బాధ్యతను నిరూపించుకోవాలి అని అన్నారు.


























# మెదక్‌లో బంద్ విజయవంతం




## బీసీలకు 42% రిజర్వేషన్స్ ఇవ్వాల్సిందే

**మెదక్, అక్టోబర్ 18 (ప్రజా స్వరం) :**
బీసీ 42% రిజర్వేషన్ కల్పించాలని ఉద్దేశ్యం తో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త బంద్ ఇచ్చిన పిలుపుకు అన్ని రాజకీయ పక్షాలు మద్దతుగా నిలిచాయి. శనివారం మెదక్ జిల్లా లో విజయవంతం గా బంద్ సంపూర్ణ అయింది. మెదక్ జిల్లా కేంద్రంలో చెప్పిన బంద్ లో కాంగ్రెస్, బీ అర్ ఎస్, బీజేపీ, వామ పక్షాలతో పాటు ప్రజా సంఘాలు సైతం బంద్ లో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఉదయం నుంచే నాయకులు మెదక్ బస్ డిపో వద్ద నుంచి బస్సులు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీనితో డిపో లో నుంచి ఒక్క బస్సు కూడా కదలలేదు. ముందస్తు గానే వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ప్రైవేట్ విద్యా సంస్థలు సైతం సెలవు ప్రకటించాయి. ఇక చిన్న వ్యాపారాలు, ప్రభుత్వ కార్యాలయా లను నాయకులు కలిసి వెళ్ళి బంద్ చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలో ప్రధాన హోటళ్లు, షాపింగ్ మాల్స్, ఇతర వాణిజ్య సంస్థలు బంద్ పాటించాయి. జిల్లా కేంద్రంలో ప్రధానంగా బసు లు నిలిచిపోవడం వల్ల ఇతర ప్రాంతాల కు వెళ్ళే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కున్నారు. ప్రధాన వ్యాపారాలు, దుకాణాలు మూసివేయడంతో రోడ్లన్ని నిర్మానుష్యంగా మారాయి.











## అప్పాయిపల్లిలో గాలికుంటు
# నివారణ టీకాలు

**దౌల్తాబాద్, అక్టోబర్ 19 (ప్రజాస్వరం) :** మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో పశువుల గాలికుంటు వ్యాధి నివారణకు ప్రత్యేక టీకా కార్యక్రమం శనివారం నిర్వహించారు. పశువుల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా రైతుల ఆర్థిక నష్టాన్ని నివారించాలనే ఉద్దేశంతో ఈ టీకా డ్రైవ్‌ను పశువుల వైద్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా పశువుల వైద్య సిబ్బంది శిల్ప, మాజీ ఉపసర్పంచ్ కేశబోయిన ప్రభాకర్, గ్రామ ప్రముఖులు అబ్బు, రైతులు తదితరులు పాల్గొన్నారు. పశువులలో గాలికుంటు వ్యాధి వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి రైతు తమ పశువులకు సమయానికి టీకాలు వేయించుకోవాలని అధికారులు సూచించారు. వైద్య సిబ్బంది మాట్లాడుతూ గాలికుంటు పశువులలో వేగంగా వ్యాపించే వైరల్ వ్యాధి. ఇది పశువుల పాల ఉత్పత్తిని తగ్గించి రైతులకు నష్టం కలిగిస్తుంది. సమయానికి టీకాలు వేయించడం ద్వారానే ఈ వ్యాధిని అరికట్టవచ్చు" అని తెలిపారు. గ్రామ రైతులు పశువుల ఆరోగ్య రక్షణకు పెద్ద ఎత్తున ముందుకు రావాలని పశువైద్య శాఖ అధికారులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో పశువుల పరిశీలన కూడా నిర్వహించి, అవసరమైన మందులను అందజేశారు. రైతులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలను తరచూ నిర్వహించాలని కోరారు.

# బీసీ రిజర్వేషన్ కు పార్టీలకతీతంగా పోరాడాలి






## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు,అక్టోబర్ 18(ప్రజాస్వరం):** తాండూరు పట్టణంలో నిర్వహించిన బీసీ బంద్ లో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని, సంపూర్ణ మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయలు, జనాభా పరంగా రిజర్వేషన్స్ ఇవ్వాలనే బీసీలకు 42% రిజర్వేషన్స్ కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది అని తెలిపారు. రాజకీయంగా, విద్యపరంగా, ఉద్యోగపరంగా రిజర్వేషన్స్ కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్స్ సాధనకై మాటలు చెప్పడం కాదు, ఎన్నికల్లో పార్టీ ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే ఏ రాష్ట్రంలో చేయని విధంగా కులగణన చేసి చూపించి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా చూపించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దని మనమందరం గ్రహించాలి అని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన నినాదం ఎవరి వాట వారికీ అనేది ఓ వరం. అందరూ కలిసి రండి, బీసీ రిజర్వేషన్ల కోసం న్యాయపరంగా పోరాటం చేద్దాం అని కోరారు. ఎవరి స్వార్థ ప్రయోజనం కోసం వారు ఆలోచించడం కాదు, బీసీ రిజర్వేషన్స్ కోసం నాయకులంతా పార్టీలకు అతీతంగా కృషి చేయాలి అని తెలిపారు. జనభాలో సగభాగం ఉన్న బీసీలకు న్యాయం జరగాలంటే రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా కేంద్రంలో ఉన్న బిజేపి పార్టీపై మనందరం ఒత్తిడి తేవాలి అని అన్నారు. ఇప్పటికే ప్రకటించిన స్థానిక సంస్థల రిజర్వేషన్లో రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా జరిగిందన్నారు . రిజర్వేషన్ల సాధనలో కాంగ్రెస్ పార్టీ అదే శాలతో తాండూరు కాంగ్రెస్ నాయకులు బంద్ లో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# బాధిత కుటుంబాలకు ఇన్సూరెన్స్ చెక్కుల అందజేత

- **దౌల్తాబాద్ మేనేజర్ శ్యామ్**

**దౌల్తాబాద్ అక్టోబర్ 18, ప్రజాస్వరం :** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ దౌల్తాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మానవతా విలువలను ప్రతిబింబించే కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన (PMJJBY), ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల కింద లబ్ధిదారులకు బీమా మొత్తాలను అందజేశారు. మండలంలోని ముబారస్ పూర్ గ్రామానికి చెందిన గజీబింకర్ సబిత, చింతకింది స్వామి దురదృష్టవశాత్తు మరణించిన నేపథ్యంలో, వారు బ్యాంకు మిత్ర సూచనతో చేసిన ఇన్సూరెన్స్ పాలసీల కారణంగా, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించింది. ఇన్సూరెన్స్ సంస్థల ద్వారా చింతకింది స్వామి కుటుంబానికి 4 లక్షలు, గజీ బింకర్ సబిత కుటుంబానికి 2 లక్షల చొప్పున చెక్కులు అందజేశారు. ఈ చెక్కులను దౌల్తాబాద్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్యామ్ లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేము. కానీ ఇన్సూరెన్స్ పాలసీలు కుటుంబాలకు ఆపద సమయంలో పెద్ద ఆర్థిక అండగా నిలుస్తాయి. ప్రతి కుటుంబం కనీసం ఒక జీవన భీమా పాలసీ చేయించుకోవాలి" అని ప్రజలకు సూచించారు. అలాగే, "ప్రభుత్వం ప్రవేశపెట్టిన PMJJBY, PMSBY వంటి పథకాలు చాలా తక్కువ ప్రీమియంతో ఎక్కువ భద్రత ఇస్తున్నాయి. అందరూ ఈ



అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని మేనేజర్ శ్యామ్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు ప్రీతం, ప్రశాంత్, రవి, భూపాల్, స్వామి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు ఇన్సూరెన్స్ ప్రాధాన్యం తెలియజేస్తూ, బ్యాంకు సిబ్బంది చైతన్య కార్యక్రమాలు కొనసాగించనున్నట్లు తెలిపారు.

# ప్రజల మద్దతుతో బీసీ బంద్ సంపూర్ణం



**జవహర్ నగర్, అక్టోబర్ 18 (ప్రజాస్వరం):** 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీసీ కుల సంఘాల, వివిధ రాజకీయ పార్టీల, జవహర్ నగర్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్ పూర్తిగా విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు వివిధ పార్టీల అధ్యక్షులు మాట్లాడుతూ.... స్థానిక సంస్థల్లో వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అందుకు ఉద్యమించేందుకు ప్రతి ఒక్క బీసీ బిడ్డ కదిలే మన హక్కులను సాధించుకోవాలని, ఈ బందు శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ బందును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ ,జవహర్ నగర్ పశ్చిమ కలికోట కమలాకర్ చారి, జవహర్ నగర్ మాజీ మేయర్ , మేకల కావ్య, మరియు శాంతి కోటేష్ గౌడ్ బిఎస్పీ జవహర్ నగర్ అధ్యక్షులు బిర్రుయాకస్వామి,బీఆర్ఎస్ నాయకుడు బండకింది ప్రసాద్ గౌడ్ ,విశ్వకర్మ జేఏసీ జవహర్ నగర్ అధ్యక్షులు మారోజు సోమచారి, గౌడ సంఘం అధ్యక్షులు కారంగుల రాజు, మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు భాస్కర్ ,రజక సంఘ అధ్యక్షులు శనిగరపు నరసింహ, కురుమ సంఘం నాయకులు సురేందర్, డిసిసి వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రంగుల శంకర్, క్రాంతి కళాబృందం వెంకటాచారి,పద్మశాలిసంఘనాయకులు,పాముబుచ్చాయ్య, ముదిరాజ్ సంఘంఅధ్యక్షులు ముదిరాజ్,నరసింహ, యాదవ సంఘం అధ్యక్షులు అశోక్ యాదవ్,ఎమ్మార్పీఎస్,కొయ్యడవెంకటేష్ ,జేఏసీగౌరవసలహాదారులు తాటికొండ శ్రీరాములు, చారి బాషపల్లి రమేష్ చారి, సుధాకర్ చారి ,రమేష్ బాబు, రమణాచారి,సదానంద చారి, విర భద్ర సంఘం అధ్యక్షులు సురేందర్ డిసిసి జిల్లాఅధికార ప్రతినిధి, గడ్డంశ్రీను, విశ్వకర్మ జేఏసీ ప్రధాన కార్యదర్శి కేకే చారి,మేడ్చల్ జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నరసింహ, తోటపల్లి శంకర్, శివబాబు, కుమ్మరి సంఘం అధ్యక్షులు నరసింహ విశ్వకర్మ జేఏసీ ఉపాధ్యక్షులు,రామ్ బ్రహ్మచారి వెంకటేష్ చారిపుల్లాచారి, నవీన్ చారి, రామాచారి భైరవచారి,తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు పరామర్శ



**దౌల్తాబాద్, అక్టోబర్ 18 (ప్రజాస్వరం) :** దౌల్తాబాద్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో పలువురిని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ బండారు రాజయ్య 1995లో గ్రామ సర్పంచ్‌గా ఎన్నుకోబడి ప్రజలకు ఎనలేని సేవలు అందించి దళిత నేతగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ఆయన అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడం బాధాకరమన్నారు. అలాగే జనగామ దయాకర్ పాముకాటుకు గురై చికిత్స పొందుతూ మృతి చెందడంపై విచారం వ్యక్తం చేశారు. దౌల్తాబాద్ మండల బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు నర్సింహ రెడ్డి తల్లి మృతి చెందిన విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బీఆర్ఎస్ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, దౌల్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ రహీమొద్దీన్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్, మండల కోఆప్షన్ హైమద్, మాజీ సర్పంచ్ సరుగారు యాదవ్ రెడ్డి, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ గౌడ్, బాల్ రెడ్డి, వెంకటయ్య, కృష్ణస్వామి, సత్తయ్య, లక్ష్మీనారాయణ, రమేష్, మల్లేశం, శ్రీకాంత్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.2వేల కోసం హత్య!



- **రెండేళ్ల తరువాత దొరికిన నిందితుడు**
- **ఆధార్ లేదు, సెల్ ఫోన్ వాడడు**
- **చివరికి పోలీసుల స్కెచ్‌కు చిక్కిన హంతకుడు**
- **డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి**

**పెద్దేముల్, అక్టోబరు 18 (ప్రజాస్వరం):** అప్పుగా తీసుకున్న 2వేలు తిరిగి ఇచ్చేయని అడిగినందుకు వ్యక్తిని కత్తితో దాడి చేసి.. అతని మృతికి కారకుడు అయ్యాడు. దాడి తరువాత పారిపోయిన నిందితుడు రెండేళ్ల పాటు పోలీసులకు చిక్కలేదు. నిందితుడికి ఆధార్ కార్డు లేకపోవడం, సెల్ ఫోన్ వాడే అలవాటు లేకపోవడం అతన్ని పట్టుకునేందుకు పోలీసులు ఎంతో సహనంతో వేచి చూడాల్సి వచ్చింది. చివరకు పోలీసుల వేసిన స్కెచ్‌లో చిక్కిపోయాడు. దీంతో రెండేళ్ల క్రితం జరిగిన హత్య కేసు మిస్టరీ వీడిపోయింది. శనివారం తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, రూరల్ సీఐ నగేష్, పెద్దేముల్ ఎస్ఐ వేణు కుమార్ తో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా, మద్నూర్ గ్రామానికి చెందిన బాలాజీ అనే వ్యక్తి రెండేళ్ల క్రితం పెద్దేముల్ మండలం మన్‌సాన్‌పల్లి సమీపంలోని ఓ వ్యవసాయ పొలంలో పనిచేసేందుకు వచ్చాడు. అప్పట్లో బాలాజీకి మన్‌సాన్‌పల్లికి చెందిన ముడావత్ రవితో స్నేహం ఏర్పడింది. రవి వద్ద బాలాజీ అప్పుడప్పుడు డబ్బులు అప్పుగా తీసుకునే వాడు. రవి ఇచ్చిన అప్పులు రూ. 2వేల 50ల వరకు అయ్యాయి. తీసుకున్న డబ్బులు ఇవ్వాలని రవి బాలాజీని కోరేవాడు. బాలాజీ ఇవ్వకుండా తప్పించుకునే వాడు. రవి సహనం కోల్పోయి గ్రామస్తుల ముందు బాలాజీ తిట్టేశాడు. దీంతో కక్ష్య పెంచుకున్న బాలాజీ 2023 ఆగస్టు 12వ తేదిన రవిపై కత్తితో దాడిచేశాడు. దాడిలో గాయపడిన రవిని కుటుంభీకులు హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అదెనెల 18వ తేదిన రవి చికిత్స పొందుతూ మృతి చెందాడు. అప్పటికే బాలాజీ పరారయ్యాడు.

**ఎలా చిక్కాడంటే..?**

మృతుడు రవి సోదరునికి ఫిర్యాదు మేరకు అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అయితే నిందితుడు ఇక్కడి వాడు కాకపోవడంతో తప్పించుకుని తిరిగేవాడు. పోలీసులు నిందితుని స్వగ్రామంలో విచారించగా బాలాజీకి ఆధార్ కార్డు లేదని, బ్యాంకు ఖాతా లేదని, సెల్ ఫోన్ కూడా వాడడని గుర్తించారు. దీంతో పోలీసులు కుటుంబ సభ్యుల మీద నిఘా ఉంచారు, కొన్నాళ్ల క్రితం తల్లి చనిపోయినా కూడా బాలాజీ గ్రామానికి రాలేదు. అతని భార్య, పిల్లలు కూడా వదిలేసి వెళ్లిపోయారు. దీంతో రెండేళ్లుగా పోలీసులు నిందితుడిపై నిఘా ఉంచారు. ఇటీవలే సంగారెడ్డిలో ఉన్న సోదరుని ఇంటికి బాలాజీ వచ్చినట్లు పోలీసులకు సమాచారం అందింది. శనివారం నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో నిందితుడు నేరం అంగీకరించారు. ఈ మేరకు అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు, హత్యానేరం కింద కేసు నమోదు చేశారు. నిందితున్ని రిమాండుకు తరలిస్తున్నట్లు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపారు. కేసు చేధించిన పోలీసు సిబ్బంది అంజద్, శివ, మున్నయ్యలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా.. పరిచయం లేని వ్యక్తులు తమ వద్ద పనిచేసేందుకు వస్తే వారి పూర్తి వివరాలను తీసుకుని పనిలో పెట్టుకోవాలని సూచించారు.

# దౌల్తాబాద్‌లో బంద్ విజయవంతం



**దౌల్తాబాద్, అక్టోబర్ 18 ప్రజాస్వరం :** బీసీ (బ్యాక్‌వర్డ్ క్లాసెస్) హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో పిలుపునిచ్చిన బంద్ దౌల్తాబాద్ మండలంలో విజయవంతంగా జరిగింది. ఉదయం నుంచే వ్యాపారవేత్తలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు బంద్ కు మద్దతుగా మూతపడ్డాయి. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం విశేషం. స్థానిక బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ, "రాష్ట్రంలోని బీసీ వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, బీసీ రిజర్వేషన్లను పెంచి, ప్రత్యేక కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని" డిమాండ్ చేశారు. బీసీ జనాభాకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని వారు కోరారు.

ప్రజాస్వరం PRAJASWARAM తెలుగు దినపత్రిక
19.10.2025
ఆదివారం | హైదరాబాద్
www.prajaswaramdaily.com


# గుంతలు పూడ్చిన యువత





**దౌల్తాబాద్, అక్టోబర్ 18 ప్రజాస్వరం :**
"దేశ భవిష్యత్తు యువతే" అనే మాటను కేవలం పుస్తకాలలో కాదు, కర్మలో చూపించిన ఉదాహరణగా దౌల్తాబాద్ యువత నిలిచింది. శివాజీ చౌరస్తాలో గుంతలతో ప్రమాదకరంగా మారిన రోడ్డు పరిస్థితిని చూసి కేవలం విమర్శలతో కాకుండా, స్వయంగా ముందుకు వచ్చి ఆ గుంతలను మట్టితో పూడ్చి వేయడం ద్వారా యువత తమ సామాజిక బాధ్యతను చాటారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ అభివృద్ధి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గొల్ల నవీన్ యాదవ్, ఉపాధ్యక్షులు కరోల్లా వెంకటేష్ యాదవ్, గుండాకాయ భాను ప్రసాద్, ముతంగారి గణేష్, సంబరపు ఆనంద్, కోనేరు రవి, బ్యాగరి సాయి, ముకేరా రాజు తదితరులు పాల్గొన్నారు. యువత ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి పట్ల తమ వంతు బాధ్యతగా పరిశుభ్రత, చెత్త నిర్వహణ, మరియు రహదారి మరమ్మతు వంటి అంశాల్లో నిరంతరంగా కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా, చెరువు కట్ట వద్ద చెత్త చెదారం తొలగించి చెరువుకి వెళ్లే మెట్ల మార్గాన్ని మళ్లీ అందుబాటులోకి తీసుకు రావడమే తమ తదుపరి లక్ష్యమని వెల్లడించారు. అంతేకాక, ఆర్ అండ్ బి శాఖ తక్షణ చర్యలు తీసుకుని తారు రహదారిని శాశ్వతంగా బాగు చేయాలని వారు విన్నవించారు. యువత చేయి కలిపితే మార్పు సాధ్యమే, దౌల్తాబాద్ యువత చూపించిన చైతన్యం అందరికీ ఆదర్శం.



# పాడైన బియ్యం సరఫరా



**పెద్దేముల్ అక్టోబర్ 18( ప్రజాస్వరం):**
బూజుతో పాటుగా ఉల్లెడ పట్టిన బియ్యాన్ని ఎలా తినాలని గాజీపూర్ మాజీ సర్పంచ్ వీరప్ప, గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రేషన్ షాపులో ఆందోళన చేశారు. గ్రామానికి పాడయిపోయిన బియ్యాన్ని పంపిణీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బియ్యం మీద ఆధారపడి జీవించే పేదలకు ఇలాంటి బియ్యం పంపిణీ చేయడం దుర్మార్గమని విమర్శించారు. ప్రభుత్వం, అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. పాడైపోయిన బియ్యాన్ని తిని పేద ప్రజలు అనారోగ్యానికి గురై ఆస్పత్రిల పాలవలసిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే కళ్ళు తెరిచి ప్రజలకు నాణ్యమైన, మంచి బియ్యాన్ని అందించాలని డిమాండ్ చేశారు.



# రిజర్వేషన్ సాధించే వరకు పోరాడుతాం

**దౌల్తాబాద్ అక్టోబర్ 18 (ప్రజాస్వరం) :**
జనాభా దామాషా ప్రకారం "మేము ఎంతో మాకు అంత" అనే నినాదంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని బీసీ సంఘాల నాయకులు స్పష్టం చేశారు. రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు రాయపోల్ మండల కేంద్రంలో శనివారం దళిత, బహుజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు కలిసి బీసీ బంద్‌ను విజయవంతంగా నిర్వహించాయి. నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొంతమంది అగ్రకుల నాయకులు కావాలనే కుట్రపూర్వకంగా కోర్టులో పిటిషన్ వేసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. దేశంలో సగానికి పైగా ఉన్న బీసీ జనాభాకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం న్యాయబద్ధమని, అయితే బహుజనులను రాజ్యాధికారానికి దూరం పెట్టే కుట్రలో భాగంగా ఈ రిజర్వేషన్‌ను అడ్డుకుంటున్నారని వారు విమర్శించారు. దేశంలో కేవలం ఐదు శాతం జనాభా ఉన్న అగ్రకులాలకు 10 శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ అమలు చేసినప్పుడు ఎవరూ వ్యతిరేకించలేదని గుర్తు చేశారు. బీసీల రిజర్వేషన్‌ను రాజ్యాంగబద్ధంగా చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని పార్లమెంట్‌లో షెడ్యూల్ 9లో చేర్చి చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగాయపల్లి యాదగిరి, తప్పటి సుధాకర్, నీల స్వామి, ఇప్ప దయాకర్, నవీన్ గౌడ్, పాల రామగౌడ్, పర్వేజ్, గొల్లపల్లి మహేష్, చందు, నర్సింలు, కొంగరి దయాకర్, కరుణాకర్, తీగుళ్ల స్వామి, మంద రాజు, స్వామి, మురళి గౌడ్, ప్రవీణ్, ప్రశాంత్, సోక్కం స్వామి, ఇప్ప మల్లేశం, దుర్గాప్రసాద్, ఇసాక్, నాగులు, పరశురాములు, దేవేందర్, తిరుపతి, డా. స్వామి, మధు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కావాల్సిందే



**శామీర్ పేట, అక్టోబరు 18 (ప్రజాస్వరం) :**
తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం కల్పిస్తుంటే అందుకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తు మొండి వైకరిని అవలంభించడం దారుణమని బీసీ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ రమేశ్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తు ఇచ్చిన బంద్ పిలుపు మేరకు శనివారం శామీర్ పేట మూడుచింతల పల్లి మండలాల్లో బంద్ పాటించారు.

**హకీంపేటలో...**
అలాగే తూంకుంట మున్సిపల్ పరిధిలోని హకీంపేటలో జిల్లా ఆర్టీఏ సభ్యుడు జై పాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను వెంటనే కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజీవ్ రహదారిపై బైటాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. కాగా హకీంపేటలోని ఆర్టీసీ బస్సు డిపోలో నుంచి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒక్క బస్సు కూడా బయటకు వెళ్ళకుండ బంద్ పాటించారు.

**మూడుచింతలపల్లిలో.....**
మూడుచింతలపల్లిలోని ప్రధాన చౌరస్తాలో మార్కెట్కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, ఇతర పార్టీల, ప్రజా సంఘాల నాయకులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తు శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ శంకర్ గౌడ్, ఆలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్, ఆర్టీఏ మెంబర్ బీమిడి జైపాల్ రెడ్డి, మ్యాకల మహేందర్ యాదవ్, ఏఎంసి డైరెక్టర్ తుంకి భిక్షపతి, డా సిహెచ్ రమేష్ గౌడ్, అబ్బగౌని భాస్కర్ గౌడ్, కోడూరి నర్మద, ఏళ్ల మల్లేష్ ముదిరాజ్ దేశం పవన్ గౌడ్, చట్లపల్లి నర్సింగ్, రాజు, మాజీ ఉప సర్పంచ్ గడ్డం రమేష్, గిర్మాపూర్ నార్సింగ రావు గౌడ్, వజ్జల శశాంత్, కత్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రఘురాములుకు అండగా ఉపాధ్యాయులు

**దౌల్తాబాద్ అక్టోబర్19( ప్రజాస్వరం)**
ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలైన కంప్యూటర్ ఆపరేటర్ రఘు రాములు కు ఉపాధ్యాయులు అధికారులు సర్వ శిక్ష ఉద్యోగులు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలవడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి సతనారాయణరెడ్డి తెలిపారు. శనివారం రాయపోల్ మండల కేంద్రం వారి నివాసంలో హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో శాస్త్ర చికిత్స అనంతరం ఇంటికివచ్చిన రఘురాములను ఉపాధ్యాయులు సిఆర్పి లతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రానికి చెందిన బైండ్ల రఘురాములు మండల విద్యాశాఖ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు విధులు నిర్వహిస్తున్నాడు ఇటీవల విధులు ముగించుకుని ఇంటికి బయలుదేరే క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలయ్యాడు. హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శాస్త్ర చికిత్సలకు పెద్ద మొత్తంలో డబ్బులు అవసరమయ్యాయి. అలాంటి అత్యవసర పరిస్థితులలో ఉపాధ్యాయులు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు అధికారులు సహకారంతో ఒక లక్ష మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి అండగా నిలవడం జరిగిందన్నారు. రఘు రాములు మెరుగైన చికిత్స తీసుకుని వైద్యుల సలహాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు సిఆర్పిలు యాదగిరి స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల
# జాగ్రత్త అవసరం

**దౌల్తాబాద్ అక్టోబర్ 18 ప్రజాస్వరం :**
మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామ సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ వెనుకబడిన గురుకుల పాఠశాలలో (ఎం.జె.పి) పరిశుభ్రత మరియు సంరక్షణ పట్ల నిర్లక్ష్యం ఉన్నట్లు బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు సంబారపు నాగరాజు పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న ఒక గుంతలో ఆహార వ్యర్థాలు, కుళ్ళిపోయిన పదార్థాలు వేయడం వల్ల దోమలు పెరిగి విద్యార్థులు జ్వరాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులు కొనసాగితే విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని, వెంటనే గుంతను పూడ్చి వేయాలని లేదా మూసివేయాలని పాఠశాల యాజమాన్యాన్ని కోరారు. తదనంతరం సూరంపల్లి మాజీ ఎంపీపీ సంధ్యా రవీందర్ తల్లి మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని సంబారపు నాగరాజు పరామర్శించి సంతాపం తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**దౌల్తాబాద్, అక్టోబర్ 18 (ప్రజా స్వరం) :**
దౌల్తాబాద్ మండల పరిధిలో విషాదం చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే — మండలంలోని కోనయపల్లి గ్రామానికి చెందిన బక్కోళ్ల కృష్ణ అనే యువకుడు ద్విచక్ర వాహనంపై దౌల్తాబాద్ నుండి గజ్వేల్ వైపు ప్రయాణిస్తుండగా, శేర్పల్లి బందారం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సంపేట సమీపంలోని మొండి చింత వద్ద వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కృష్ణ తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామంలో విషాదచాయ నెలకొంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999